నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం | అక్టోబర్ 19, 2023 | www.navatelangana.com

సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయం రూ.2,58,720

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని మూడు రాష్ట్రాలకు సరిహద్దులో గల సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. కాగా ఆదాయం రూ.2,58,720 వచ్చినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్, గుమస్తా వేణు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హుండీని లెక్కిస్తామని వివరించారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారులు, ఆలయ కమిటీ పాలక మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ సాలూరా అధ్యక్షులుగా లక్ష్మణ్

నవతెలంగాణ-బోధన్



కాంగ్రెస్ పార్టీ సాలూర మండలాధ్యక్షులుగా సాలూర వాసి రాహుల్ లక్ష్మణ్‌ను నియమిస్తూ మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి బుధవారం నియామకపత్రం అందించారు. బోధన్ పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో తన నియామకం జరిగిందని తెలిపారు. తన నియామకంలో సహకరించిన పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు మందర్న రవి, నాయకులు శరత్‌రెడ్డి, అశోక్, రమేష్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పలు శాసనసభా నియోజకవర్గ కేంద్రాలలో పర్యటించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డితో కలిసి బోధన్ పట్టణంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్.ఆర్.ఎన్.కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నూతనంగా నిర్మించిన ఆర్డీఓ కార్యాలయాలను సందర్శించారు. ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి ఆయా కేంద్రాలలో ఏ మేరకు పరిస్థితులు అనువుగా ఉన్నాయన్నది పరిశీలన జరిపారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేలా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్, బాన్సువాడ ఆర్డీఓలు రాజాగౌడ్, భుజంగరావు తదితరులు ఉన్నారు.



ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

బ్యాలెట్ బాక్సులు తరలింపు..

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రకటన వెలువడినందున, పాలిటెక్నిక్ కాలేజీలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఉపయోగించిన బ్యాలెట్ బాక్సులు పాలిటెక్నిక్ కాలేజి ఆవరణలోని డ్రాయింగ్ షెడ్లో భద్రపరచినవి బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి జయసుధ సమక్షంలో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో, పోలీస్ వారి సంరక్షణతో బ్యాలెట్ బాక్సులను నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలోని షెడ్డును గుర్తించి బ్యాలెట్ బాక్సులను ఈనెల 18, 19న తరలించి భద్రపరచబడుతున్నాయని తెలిపారు.

భారీగా నగదు పట్టివేత

- ఉమ్మడి జిల్లాలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. అందులో భాగంగా బుధవారం ఉమ్మడి జిల్లాలో భారీగా నగదును పట్టుకున్నారు. సరైన ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేశారు.

రైల్వేస్టేషన్‌లో 8లక్షలు పట్టివేత..

కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు, సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం రైల్వే స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో సుమారు 8 లక్షల రూపాయలను పట్టుకున్నట్లు ఎస్‌హెచ్‌ఓ విజయ్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మాక్లూర్ తండాకు చెందిన బాణావత్ మోతిలాల్ వద్ద ఎనిమిది లక్షల రూపాయలు దొరకగా వాటికి సరైన ఆధారాలు చూయించనందున వాటిని స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.



కంఠేశ్వర్ : రైల్వేస్టేషన్‌లో పట్టుకున్న నగదు

రాష్ట్ర సరిహద్దులో రెండు లక్షలు..


మద్నూర్ : తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ సమీపంలో చెక్‌పోస్ట్ వద్ద మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి వెళ్తున్న కారులో 2 లక్షల రూపాయల నగదును అధికారులు పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఆ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపేంతవరకు ఐటి అధికారులకు అప్పగిస్తున్నట్లు చెకింగ్ అధికారులు తెలిపారు.

15 లక్షలు సీజ్..

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండల స్టేషన్ పరిధిలో పోలీసులు, ఫ్లయింగ్ స్కాడ్ బృందం కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రూ.15 లక్షలకు సరైన పత్రాలు లేకపోవడంతో ఆ నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



ధర్మ సమాజ్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తనను ప్రకటించినందుకు డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్‌కి మంగ్లారం భోజన్న (మహిపాల్) బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బాల్కొండ నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలకు అభిముఖంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల తరఫున ధర్మ సమాజ పార్టీ కూడా యుద్ధంలో ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలంతా బ్యాటరీ టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తనపై నమ్మకంతో బాల్కొండ నియోజకవర్గం అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్‌కు మంగ్లారం భోజన్న కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా పీఆర్ఓగా అమండ్ ప్రవీణ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ప్రవీణ్



చైతన్య

బీసీ సంక్షేమ సంఘం జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పీఆర్ఓ)గా అమండ్ ప్రవీణ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం సోషల్ మీడియా జిల్లా ఇంచార్జీగా టి.చైతన్య చంద్రను నియమించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపు నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.రేవంత్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుజిత్ సింగ్ ఠాకూర్ కలిసి వారికి నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం నియామకపత్రాలను అందజేశారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

- అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. సముందర్ తండాలో గత 15 రోజుల నుంచి మిషన్ భగీరథ తాగునీరు రావడం లేదని భగీరథ అధికారిని డీ.ఈ కౌశిక్‌ను నిలదీశారు. మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించకపోవడంతో పత్తి రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి నదీమ్ ఉద్దిన్‌ను ప్రశ్నించారు. అధికారులు పంటలపై అవగాహన కల్పించడం లేదని సభాదృష్టికి తెచ్చారు. దీంతో ఎంపీపీ కలగజేసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి పంటను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు చేయాలని ఆదేశించారు. అయితే అక్కడే ఉన్న కాసులాబాద్ సర్పంచ్ కలగజేసుకొని వ్యవసాయ శాఖ అధికారి గ్రామంలోకి వచ్చిన రైతులకు ఎలాంటి లాభం లేదని వాపోయారు. అధికారి గ్రామంలోకి వచ్చిన ఎరువుల దుకాణంలోనే ఉంటాడని ఇక రైతులకు ఎలా సమయం ఇస్తాడని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా పంటలు మొత్తం దెబ్బతిన్నాయని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

వైద్య శాఖపై ఫిర్యాదు..

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను డాక్టర్‌లు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం చేయడం కారణంగా ప్రభుత్వ దవాఖానకు వెళ్లలంటేనే రోగులు జంకుతున్నారని కోఆప్షన్ మెంబర్ జాఫర్ షా తెలిపారు. డ్యూటీలో ఉన్న నర్సులు రోగులకు ఒంటిచేత్తో ఇంజక్షన్లు ఇస్తున్నారని దీంతో గడ్డలు కడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అంతే కాకుండా రోగులకు అవసరమైన మందులు, సెలూన్‌లు ఇవ్వకపోవడంతో రోగులు దిక్కుతోచని స్థితిలో ప్రయివేట్ దవాఖానకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, వైద్యులు పేద ప్రజల కోసం పని చేయాలని కోరారు. ఎంపీపీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. మండలంలో పనిచేస్తున్న పలు శాఖల అధికారులు ప్రజల కోసం పని చేయాలని, ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాణి, తహసీల్దార్ దశరథ్, బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, వైస్ చైర్మన్ ఖండేరావు పటేల్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డమ్మీ తుపాకీతో దంపతులకు బెదిరింపు

- యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్



నగరం లోని ఖలీల్‌వాడీలో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తున్న దంపతులపై డమ్మీ తుపాకీ చూపిస్తూ భయభ్రాంతులకు గురిచేశారు. ఆపై నవ్వుతూ వికృత చేష్టలు చేశారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులను వెనుకాల మరో వాహనంపై వచ్చిన ముగ్గురు పోకిరీలు నకిలీ తుపాకీతో భయపెట్టడంతో ఆ దంపతులు బిత్తర పోయారు. ఈ ఘటనతో వారు ఆందోళన చెందారు. బైక్‌పై నుంచి దిగిన దంపతులు యువకులను ఈ విషయంలో నిలదీయడంతో అక్కడ గొడవ చోటుచేసుకుంది. వారి ప్రవర్తనను బట్టి ఏమి చేయాలో స్థానికులకు అర్థం కాక స్థానికులు డయల్ 100కు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులను బాధిత దంపతులు, స్థానికులు ఆశ్రయించారు. ఈ ఘటనకు పాల్పడిన హైమద్‌పుర కాలనీకి చెందిన అద్నాన్, సమీర్, కరీం అనే ముగ్గురు ఆకతాయిలను ఒకటో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. నిజామాబాద్ నగరంలో డమ్మీ తుపాకీలతో సోషల్ మీడియాలో బెదిరింపులు, బర్త్ డేలు చేయడం సర్వసాధారణంగా మారింది. గతంలో మాజీ రౌడీషీటర్ ఆరిఫ్ డాన్ సోషల్ మీడియాలో డమ్మీ తుపాకీలతో విన్యాసాలు చేయగా అప్పుడు పోలీసులు కఠినంగా వ్యవహరించారు. ఖలీల్‌వాడిలో డమ్మీ తుపాకీ వ్యవహారం కలకలం రేపుతోంది. భార్యాభర్తలను ఓ వర్గానికి చెందిన యువకులు కావాలని వేధింపులకు గురిచేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఒకటవ టౌన్ ఎస్‌హెచ్‌ఓ విజయ్ బాబు తెలియజేశారు.

ఆర్మూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకం నిలబెడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని అన్నారు. జీవన్‌రెడ్డి రెండు పర్యాయలు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని, జీవన్‌రెడ్డి ఆస్తుల అభివృద్ధి తప్ప ప్రజల జీవితాల్లో అభివృద్ధి జరుగలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే వ్యవసాయనికి ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు ఇచ్చి రైతులకు మేలు చేశారని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, ఆర్మూర్ పట్టణానికి 100 కోట్లతో తాగునీటి పథకం, లక్కంపల్లిలో ఉపాధి కోసం సెజ్, ఆర్మూర్ నుంచి నందిపేట్ డబుల్ రోడ్డు, ఫీజు రియింబర్స్‌మెంట్ వంటి వాటితో యువతకు ఉన్నత విద్యా అందించామని తెలిపారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. కొత్తగా ఎత్తిపోతల పథకాలను నిర్మించలేదని విమర్శించారు. రుణమాఫీ, రైతులకు మద్దతు ధర కోసం ధర్నాలు చేస్తే వారిపై కేసులు పెట్టి జైల్లో పెట్టిన చరిత్ర జీవన్‌రెడ్డిది అని గుర్తుచేశారు. జీవన్‌రెడ్డి ప్రభుత్వ స్థలాలను సైతం కబ్జా చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు 100 రోజుల్లోనే అమలు చేస్తామని, రైతులకు రుణమాఫీ, మద్దతు ధరలు, యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, ఫాయిామ్, అజ్జు, జిమ్మ రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినయ్‌కుమార్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో తహసీల్దార్‌కు గాయాలు

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల తహసీల్దార్‌గా మహమ్మద్ యూసుఫ్‌కు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. ఆర్.ఐ.సదానందం తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల విధుల్లో భాగంగా తహసీల్దార్ మహమ్మద్ యూసుఫ్ తన ద్విచక్రవాహనంపై ఏర్గట్ల నుంచి భీంగల్ వెళ్ళే క్రమంలో మోర్తాడ్‌లో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తహసీల్దార్ ఎడమ కాలుకు గాయమైంది. మోర్తాడ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌ను తన స్వగ్రామానికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

విద్యారంగానికి బీఆర్ఎస్ చేసింది శూన్యం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి

నవతెలంగాణ-కంఠేశ్వర్

తొమ్మిదేళ్ల పాలనలో విద్య రంగానికి బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదని మొత్తం శూన్యంగా ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి తెలియజేశారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిరుద్యోగుల కల.. కానీ తెలంగాణ సాధించిన తర్వాత నిరుద్యోగుల పరిస్థితిని కేసీఆర్ ప్రభుత్వం చాలా దారుణంగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఆత్మహత్య చేసుకున్న ప్రవళికపై ఇష్టానుసారంగా మాట్లాడడం బాధాకరమని దీనిని తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు మెగా డీఎస్సీ నిర్వహించకపోవడం ఆందోళనకరమన్నారు. అదేవిధంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగ అభివృద్ధి కోసం నూతన ప్రభుత్వ యూనివర్సిటీల ఏర్పాటు గురించి ప్రస్తావన లేకపోవడం విడ్డూరమని తెలిపారు. విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రభుత్వాలను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ విఘ్నేష్, బోడ అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, నాగరాజు, నాయకులు విశాల్, దీపిక తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్.ఎల్.మూర్తి

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS NIZAMABAD
Dispute No.140/2023

BETWEEN:
M/s. Nimit Chits Private Limited., Arya Nagar, Nizamabad, Rep by its: Foreman / Manager K. Uday Kumar, S/o K. Narsimha Chary.
..DISPUTANT
VERSUS
DEYAVATH SHYAM & OTHERS:
Opp No.1: Deyavath Shyam S/o. Mothilal, Occ: Business. R/o H. No:8-78-15/1, Rajiv Nagar Thanda, Ootpalle, Shakkar Nagar, Mdl:Bodhan, Dist: Nizamabad.
Opp No.2:Rudravath Renuka D/o. Babu Rao, Occ: SGT, ZPHS, Erajpally, Mdl:Bodhan, Nizamabad. R/o: H.No:8-78-15/1, Rajiv Nagar Thanda, Ootpalle, Shakkar Nagar, Mdl: Bodhan, Dist: Nizamabad.
.....OPPONENTS
The Disputant has field the dispute for recovery of amount and summon/notice sent on your address are un served. Whereas the dispute is posted for your appearance on **1st –Nov-2023 at 11:00A.M** you are called upon hereby to appear in person the Hon'ble Deputy Registrar of Chits Nizamabad on the said date failure of which the dispute will be head and decided exparte.
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS//
Sd/-
Deputy Registrar of Chits Nizamabad

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS NIZAMABAD
Dispute No.145/2023

BETWEEN:
M/s. Nimit Chits Private Limited., Arya Nagar, Nizamabad, Rep by its: Foreman / Manager K. Uday Kumar, S/o K. Narsimha Chary.
...DISPUTANT
VERSUS
GADDAM CHAITHANYA & OTHERS:
Opp No.1: Gaddam Chaithanya S/o. Pedda Rajanna Occ: Business, Sri Electronics, Near MRO Office, Armoor, Nizamabad, and R/o: H NO: 7-19 , Vill: Pipri, Mdl: Armoor, Dist: Nizamabad.
Opp No.2:Som Ganga Reddy S/o. Sayanna, Occ: PET, ZPHS Pachalnadkuda, Velpur, R/o:H NO: 7-95, Vill: Pipri, Mdl: Armoor, Dist: Nizamabad.
Opp No.3:Battu Raja Rajeshwar S/o. Rajaram Occ: Business. R/o: H.No:1-6-125/7, Ram Nagar, Armoor, Nizamabad.
Opp No.4: Peddi Ravi S/o. Rajeshwar Occ: Business, Sri Electronics, Near MRO Office, Armoor, Dist. Nizamabad, and R/o: H NO: 7-31 , Vill: Pipri, Mdl: Armoor, Dist: Nizamabad.
.....OPPONENTS
The Disputant has field the dispute for recovery of amount and summon/notice sent on your address are un served. Whereas the dispute is posted for your appearance on **1st –Nov-2023 at 11:00A.M** you are called upon hereby to appear in person the Hon'ble Deputy Registrar of Chits Nizamabad on the said date failure of which the dispute will be head and decided exparte.
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS//
Sd/-
Deputy Registrar of Chits Nizamabad

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS NIZAMABAD
Dispute No.148/2023

BETWEEN:
M/s. Nimit Chits Private Limited., Arya Nagar, Nizamabad, Rep by its: Foreman / Manager K. Uday Kumar, S/o K. Narsimha Chary.
........DISPUTANT
VERSUS
YELLAIHGARI NARENDER REDDY & OTHERS:
Opp No.1: Yellaiahgari Narender Reddy, S/o. Sai Reddy, Occ: Business, R/o: H.NO: 2-45, Vill: Chinna Kodapgal, Mdl: Pitlam, Dist: Kamareddy.
Opp No.2: T. Nagesh, S/o. Gangaram, Occ: Business, R/o: H.No:4-73, Vill: Hunsa, Mdl: Bodhan, Dist: Nizamabad.
Opp No.3: Yellaiahgari Vittal Reddy, S/o. Bal Reddy, Occ: SGT, UPS Raikur, Kotgir, Nizamabad. R/o:H. NO:1-2-936/1,Laxmi Nagar,Mdl: Bodhan,Nizamabad.
Opp No.4: Khairan Saheb, S/o. Nawab Saheb, Occ: Teacher, Govt. Hight School, Rakasipet, Bodhan. R/o: H.No.4-3-19/15, HB Colony, Mdl: Bodhan, Dist: Nizamabad.
Opp No.5: Palle Shanker, S/o. Shivanna, Occ: AR Police Constable, R/o:H.No.3-39/1, Vill: Pothangal, Kotgir, Nizamabad.
Opp No.6:D.Gangaram, S/o. Gangaram, Occ:SGT, Primary School, Birkur, Kamareddy.R/o:H.NO:1-93,Mavandi Kalan, Mdl:Bodhan, Dist: Nizamabad.
.....OPPONENTS
The Disputant has field the dispute for recovery of amount and summon/notice sent on your address are un served. Whereas the dispute is posted for your appearance on **1st –Nov-2023 at 11: 00A.M** you are called upon hereby to appear in person the Hon'ble Deputy Registrar of Chits Nizamabad on the said date failure of which the dispute will be head and decided exparte.
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS//
Sd/-
Deputy Registrar of Chits Nizamabad

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS NIZAMABAD
Dispute No.146/2023

BETWEEN:
M/s. Nimit Chits Private Limited.,Arya Nagar, Nizamabad, Rep by its: Foreman / Manager K. Uday Kumar, S/o K. Narsimha Chary.
.....DISPUTANT
VERSUS
PEDDI RAVI & OTHERS:
Opp No.1: Peddi Ravi S/o. Rajeshwar Occ: Business, Sri Electronics, Near MRO Office, Armoor, Dist. Nizamabad, and R/o: H NO: 7-31 , Vill: Pipri, Mdl: Armoor, Dist: Nizamabad.
Opp No.2: Koppu Ravinder S/o Mogalaiah, Occ: Line Inspector, Bada Bheemgal. R/o: H.No:1-125/3/F/C, Vill: Pipri, Mdl: Armoor, Dist: Nizamabad.
Opp No.3: Som Ganga Reddy S/o. Sayanna, Occ: PET, ZPHS Pachalnadkuda, Velpur, R/o:H NO: 7-95, Vill: Pipri, Mdl: Armoor, Dist: Nizamabad.
Opp No.4: Kolluri Rajendra Prasad S/o Satyam Occ: Business, R/o:H NO: 12-71, Venkateshwara Colony, Mamidipally, Armoor, Dist. Nizamabad.
Opp No.5: Gaddam Chaithanya S/o. Pedda Rajanna Occ: Business, Sri Electronics, Near MRO Office, Armoor, Nizamabad, and R/o: H NO: 7-19, Vill:Pipri, Mdl:Armoor, Dist: Nizamabad.
...OPPONENTS
The Disputant has field the dispute for recovery of amount and summon/notice sent on your address are un served. Whereas the dispute is posted for your appearance on **1st –Nov-2023 at 11:00A.M** you are called upon hereby to appear in person the Hon'ble Deputy Registrar of Chits Nizamabad on the said date failure of which the dispute will be head and decided exparte.
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS//
Sd/-
Deputy Registrar of Chits Nizamabad

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS NIZAMABAD
Dispute No.150/2023

BETWEEN:
M/s. Nimit Chits Private Limited., Arya Nagar, Nizamabad, Rep by its: Foreman / Manager K. Uday Kumar, S/o K. Narsim ha Chary.
...DISPUTANT
VERSUS
P. DEVENDER REDDY & OTHERS....
Opp No.1: Poddutoori Devender Reddy, S/o. P. Hanmanth Reddy, Occ: Business. R/o:Flat No.G2, Vaishnavi Towers,Vidya Nagar Colony, Armoor, Dist:Nizamabad.
Opp No.2: Poddutoori Chitra Rani, W/o.P.Devender Reddy, Occ: Business, O/o: M/s.Laxmi Ganapathi Electronics,R/o:H.NO: 2-82/1,Opp Old MJ Hospital,Vill: Mamidipally, Mdl: Armoor, Dist: Nizamabad.
Opp No.3: Koppu Ravinder, S/o. Mogalaiah, Occ:Line Inspector, O/o:Divisional Engineer Electrical Operation TSNPDCL, Armoor, Nizamabad. R/o:H.No: 1-125/3/F/4/C, Perkit, Mdl: Armoor, Dist: Nizamabad.
Opp No.4: Peddi Ravi S/o. Rajeshwar Occ: Business, Sri Electronics, Near MRO Office, Armoor,Nizamabad,andR/o:H. NO:7-31,Vill:Pipri, Mdl:Armoor, Dist:Nizamabad.
Opp No.5: Gaddam Chaithanya S/o. Pedda Rajanna Occ: Business, Sri Electronics, Near MRO Office,Armoor, Nizamabad, and R/o:H NO.7-19,Vill:Pipri, Mdl: Armoor, Dist: Nizamabad.
...OPPONENTS
The Disputant has field the dispute for recovery of amount and summon/notice sent on your address are un served. Whereas the dispute is posted for your appearance on **1st –Nov-2023 at 11:00A.M** you are called upon hereby to appear in person the Hon'ble Deputy Registrar of Chits Nizamabad on the said date failure of which the dispute will be head and decided exparte.
// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS//
Sd/-
Deputy Registrar of Chits Nizamabad

శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రూరల్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోపాల్/నిజామాబాద్‌రూరల్

రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవసారి బీ ఫారం అందుకున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుభ సూచకంగా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయన వెంట నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఈగ సంజీవరెడ్డి దంపతులు, పార్టీ నాయకులు అరవింద్, నిషిత కళాశాల చైర్మన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్‌లో గల విశాఖ కాలనీలో రోడ్డు నెంబర్ 6 వద్ద గత 20 రోజుల నుంచి మిషన్ భగీరథ పైపు పగిలిపోయి నీరు కలుషితమవుతోంది. అధికారులు దీనిని సరిచేసి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి ప్రవాహం ఆగిపోయిన తర్వాత పైపులోకి మురికి నీరు వెళ్లి మరుసటి రోజు ఉదయం నీటి విడుదల కాగానే కొద్దిసేపటి వరకు మురికి నీరు వస్తున్నాయని దీనివల్ల డయేరియా వచ్చే అవకాశం ఉందని కాలనీవాసులు బుధవారం తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



స్వల్పకాలిక రుణాల చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న చైర్మన్ సామ బాపురెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనసముందర్ సింగిల్ విండో పరిధి గ్రామాల రైతులకు స్వల్పకాలిక రుణాల చెక్కులను అందజేశారు. ఈ మేరకు బుధవారం సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ సామ బాపురెడ్డి చేతుల మీదుగా పలువురు రైతులకు స్వల్పకాలిక రుణాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాపురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తించిన రైతులకు తిరిగి సింగిల్ విండో ద్వారా మళ్లీ స్వల్ప కాలిక రుణాలు అందించినట్లు తెలిపారు. రైతులు సింగిల్ విండో ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు రుణమాఫీ అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి విండో పరిధిలోని రైతుల తరపున చైర్మన్ బాపురెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విండో కార్యదర్శి రాజేశ్వర్, డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సకాలంలో టీకాలు వేయాలి

- జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి



సీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్

నవతెలంగాణ-బాల్కొండ

చిన్నపిల్లలకు సకాలంలో టీకా వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ అశోక్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోనీ సీహెచ్‌సీని డిఐఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి బుధవారం జరిగే చిన్నపిల్లల వ్యాక్సినేషన్‌పై ఆరా తీశారు. స్టాక్ రికార్డులను, వ్యాక్సిన్ గడువు తేదీలను పరిశీలించారు. వ్యాక్సినేషన్ తీసుకున్న వారి పేర్లు నమోదు చేస్తున్నారా లేదా అనే అంశాలపై వైద్య సిబ్బంది ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ మేనేజర్ తరుణ్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు మంజుల, లలిత, రాధ, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీపై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న గీతపారిశ్రామిక సంఘం సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

గీతపారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వనజ రాణికి, అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భాస్కరాచారికి ముప్కాల్ గీతపారిశ్రామిక సంఘం సభ్యులు తమ సమస్యలపై న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రాలను సమర్పించారు. గీత వృత్తిపై ఆధారపడిన తమపై ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ ఆటంకాలు సృష్టిస్తూ, గ్రామంలో కల్లు అమ్మకాలు జరుగకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు అడ్డుగా వస్తున్న గ్రామాభివృద్ధి కమిటీపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముప్కాల్ గీతపారిశ్రామిక సంఘం సభ్యులు సాగర్ గౌడ్, కృష్ణ గౌడ్, కంచు మోహన్, కార్తిక్ గౌడ్, కనకయ్య గౌడ్, కిషోర్ గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు కార్తీక్ యాదవ్

నవతెలంగాణ-రెంజల్

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు బిల్లును కాంగ్రెస్ పార్టీ చేసిందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కార్తీక్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని సాటాపూర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం యువత నిర్విరామంగా కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని యువజన కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కార్తీక్ యాదవ్, ఉపాధ్యక్షులుగా స్నేహిత్, ఆరిఫ్, సయ్యద్ అఫ్సర్, సయ్యద్ అలీముద్దీన్, ప్రశాంత్, ప్రధాన కార్యదర్శులుగా, సద్దాం, గైని కిరణ్, కొల్ల శ్రీకాంత్, కార్యదర్శులుగా, గిరిగౌడ్, సాయి కిరణ్, నవీన్, ప్రవీణ్, చరణ్, ఫర్మాన్, సచిన్, గంగాధర్, రాథోడ్ రాజు, సురేష్, గాండ్ల పవన్, సంజీవ్ యాదవ్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శంషొద్దీన్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే రాజు, లచ్చేవార్ నితీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ..

- ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

"ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మ.. తంగేడు పువ్వొప్పునే గౌరమ్మ.. తంగేడు కాయొప్పునే గౌరమ్మ.." అంటూ మహిళలు, యువతులు ఆడిపాడారు. బుధవారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలను తెచ్చి.. బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆడారు.

కంఠేశ్వర్ : సాంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ పుట్టినిల్లు అని విద్యావేత్త నరాల స్వప్న సుధాకర్ అన్నారు. స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. వేడుకలను విద్యావేత్త నరాల స్వప్న సుధాకర్ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.



బతుకమ్మను తయారు చేస్తున్న మహిళలు



జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, సందేష్, వినయ్, కళ్యాణి, అనురాధ, కవిత, శ్వేత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు..

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్బా చిరంజీవి మాట్లాడుతూ తెలంగాణలో ఆడపడుచులు అద్భుతంగా జరుపుకునే ఉత్సవం ఈ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ ఉత్సవాన్ని జరుపుకొని అనంతరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ నరసింహస్వామి, జయానంద్, సత్యనారాయణ, సుధాకర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం ఈ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్నో సాఫ్ట్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు..

ఆర్మూర్ : పట్టణంలోని పిస మల్లన్న అలయం వద్ద బుధవారం టెక్నోసాఫ్ట్ కంప్యూటర్స్ సంస్థ అధ్వర్యంలో



టెక్నోసాఫ్ట్ కంప్యూటర్స్ సంస్థలో బతుకమ్మ సంబరాలు



జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించినట్టు టెక్నో సాఫ్ట్ సంస్థ చైర్మన్ జితేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీ జీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేధన్ గుజరాతి మాట్లాడారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఫ్యాకల్టీ ఈశ్వరి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న చైర్‌పర్సన్..

పట్టణంలోని హౌసింగ్‌బోర్డ్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీ మహిళలతో బతుకమ్మ సంబరాల్లో అమ్మవారి ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్, వార్డ్, వార్డ్ 3కౌన్సిలర్ లింబాద్రి వరలక్ష్మి, హౌసింగ్ బోర్డు హనుమాన్ కమిటీ ఆలయ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భాషితలో వెల్కమ్ పార్టీ హంగామా

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని శ్రీ భాషిత జూనియర్ కళాశాలలో బుధవారం వెల్కమ్ పార్టీ హంగామా కొనసాగింది. స్థానిక పద్మశాలి విజయ సంఘం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమం ఫుల్ జోష్‌తో సాగింది. ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు కళాశాలలోకి వెల్కమ్ చెబుతూ ఈ పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని, తల్లిదండ్రుల ఆశయాల కోసం కష్టపడి చదవాలన్నారు. మార్చిలో జరిగే వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించడం ద్వారా చదివిన కళాశాలతో పాటు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకర్షించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సుంకెట రవి, సిలివెరి సంజీవ్, మలావత్ సంతోష్, లెక్చరర్లు హన్మాండ్లు, సుమన్, సాయన్న, గంగారాం, గజానంద్, శ్రీధర్, రాజేష్, శృతి, తదితరులు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థినిలు

ఆన్‌లైన్ చెల్లింపులపై అవగాహన

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు ఏఈ రవికుమార్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ చెల్లింపులపై బుధవారం అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా వినియోగదారులు విద్యుత్ సంస్థ ఏర్పాటు చేసే కలెక్షన్స్ సెంటర్ వద్దకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. తద్వారా వినియోగదారునికి సమయం వృథా కాకుండా ఇతర పనులు చేసుకోవచ్చన్నారు. విద్యుత్ సంస్థ అనుమతి పొందిన యాప్‌ల ద్వారానే ఆన్‌లైన్ చెల్లింపులను జరపాలని సూచించారు. ఇతరత్రా అనుచిత యాప్‌ల ద్వారా చెల్లింపులు జరిపి మోసపోకూడదని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్క మల్లు బాయి, ఉప సర్పంచ్ జక్క గంగాధర్, విద్యుత్ సంస్థ అధికారులు లక్ష్మణ్ గౌడ్, సబ్ ఇంజనీర్ కాంతారావు, లైన్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, గ్రామ విద్యుత్ అధికారి కిషన్, లైన్‌మెన్‌లు, జూనియర్ లైన్‌మెన్‌లు, విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్ చెల్లింపులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 వాలీబాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు



ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పాఠశాల స్థాయి వాలీబాల్ పోటీలకు ఉమ్మడి జిల్లా జట్టు తరపున గురుకుల పాఠశాలకు చెందిన క్రీడాకారుడు డి.విష్ణు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.దుర్గారెడ్డి బుధవారం తెలిపారు. ఈ నెల 4న ఇందల్వాయిలోని గన్నారం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ అండర్-17 విభాగంలో చక్కటి ప్రతిభ కనబరిచి ఈనెల 19 నుంచి 21 వరకు మహబూబ్‌గర్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో డి.విష్ణు పాల్గొంటారని తెలిపారు. కాగా వారిని వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, శ్రీధర్, రాములు, సురేష్, జేఎల్ స్టాఫ్, వ్యాయామ ఉపాధ్యాయులు కె.రాజేందర్, అర్జున్, పాఠశాల కళాశాల బృందం అభినందించారు.

డిజిటల్ పేమెంట్‌పై అవగాహన

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని ఎత్తోండ గ్రామంలో బుధవారం కరెంట్ వినియోగదారులకు డిజిటల్ పేమెంట్‌పై విద్యుత్ శాఖ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇంటి వద్ద నుంచి కరెంట్ బిల్లు చెల్లించవచ్చని సూచించారు.



డిజిటల్ పేమెంట్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- ఆర్మూర్ ఏసిపి జగదీశ్ చందర్
- అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌ను సందర్శించిన ఏసిపి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

శాసనసభ ఎన్నికల దృష్ట్యా ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయాలని ఆర్మూర్ ఏసిపి జగదీశ్ చందర్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుట్ట వద్ద ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన నిజామాబాద్-జగిత్యాల్ జిల్లాల అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌ను ఏసీబీ జగదీశ్ చందర్ సందర్శించి తనిఖీ చేశారు. రెండు రోజుల క్రితం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా పెద్ద ఎత్తున బంగారు వెండి ఆభరణాలు పట్టుబడ్డ నేపథ్యంలో ఆయన చెక్‌పోస్ట్‌ను సందర్శించారు. ఇరువైపులా చెక్‌పోస్ట్‌ను దాటే ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయాలన్నారు. వాహనాల్లో రూ.50వేలకు మించి నగదును తరలించే వారి వద్ద నగదుకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోతే స్వాధీనం చేసుకోవాలన్నారు. ఎలాంటి అవసరాల కోసమైనా వాహనాల్లో ప్రయాణించే వారు పెద్ద మొత్తంలో నగదు వెంట తీసుకు వెళ్ళొద్దని సూచించారు. వాహనాల తనిఖీల సందర్భంగా ఎలాంటి అలసత్వానికి ఆస్కారం ఇవ్వవద్దని సిబ్బందికి సూచించారు. వాహన తనిఖీ జరగకుండా ఏ వాహనం కూడా చెక్‌పోస్ట్ దాటవద్దని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఏసీపీ స్వయంగా పలు వాహనాలను తనిఖీ చేశారు.



పోలీసులతో మాట్లాడుతున్న ఏసిపి

'కమ్యూనిటీ కాంట్రాక్టుపై పోలీసుల అవగాహన..

ముప్కాల్ : మండలంలోని నాగంపేట్ గ్రామంలో బుధవారం పోలీసులు 'కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రామ్స్' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఏసీపీ జగదీష్ చందర్ హాజరై ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, నేరాలు ఘోరాలు రూపుమాపేందుకు రాష్ట్రంలో పోలీస్ శాఖ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నట్టు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసు విధానంతో రాష్ట్రంలో అటు ప్రజలకు, ఇటు పోలీసులకు మంచి స్నేహాభావం ఏర్పడడంతో నేరాలు అదుపులోకి వచ్చాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్మూర్ సీఐ గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ కాశిరెడ్డి రాజవ్వ, ఎంపీటీసీ సభ్యులు మోహన్ రెడ్డి, ముప్కాల్ ఎస్ఐ భాస్కరా చారి, బాల్కొండ, మెండోరా ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో గంగపుత్ర సంఘానికి 5 లక్షలు



భూమిపూజ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీటీసీ జగన్ కొత్తపేట గ్రామంలోని గంగపుత్ర సంఘం నూతన భవనం నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో బుధవారం గ్రామంలో సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ బోడిగే లావణ్య ప్రవీణ్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, గ్రామం పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, సొసైటీ చైర్మెన్ పైసా స్వామి, మొగలయ్య, ఆకుల ప్రభాకర్‌గౌడ్, గంగపుత్ర సంఘం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని 2వ వార్డు పరిధిలోని రంగాచారినగర్ చేనేత కాలనీలో శ్రీ పంచముఖి హనుమాన్ మందిర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్దకు బుధవారం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విచ్చేసి దుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, మాజీ చైర్మన్ సంజయ్ సింగ్ బబ్లు, మాజీ వైస్ చైర్మన్ లింగాగౌడ్, ఆర్మూర్ కోర్టు అడిషనల్ పీపీ ఖాందేష్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు గంగామోహన్ చక్రు, ఇట్టెడి నర్సారెడ్డి, సీనియర్ నాయకులు పోల సుధాకర్, జనార్ధన్‌గౌడ్, సుంకరి రవి, పండిత్ ప్రేమ్, జీజీ రామ్, నాయకులు ఖాందేష్ సత్యం, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, గంగారెడ్డి, బోగ గిరీష్, బోగ గంగాధర్, సత్యనారాయణ చేనేత కాలోని అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు విష్ణు, రాహుల్, సాయి, సన్నీ, బిట్టు, బన్నీ, భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సునీల్‌రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి



సునీల్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి

నవతెలంగాణ-మెండోరా

బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి కుమార్తె సమన్వి ఇటీవల మృతి చెందడంతో ఆయన సొంత గ్రామం సావెల్ నివాస గృహంలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమన్వి మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని తెలిపారు. ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. సుదర్శన్‌రెడ్డితో పాటు ఆయన అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

డిగ్రీ ఫలితాల్లో గాంధారి వాసి ఉత్తమ ప్రతిభ

- గోల్డ్ మెడల్ ప్రదానం



గోల్డ్ మెడల్ అందుకుంటున్న మహేందర్

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని పిస్కిల్ గుట్ట తండాకు చెందిన బాధవత్ మహేందర్ తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అమృత్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఆర్‌కె డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ రవీందర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్, గ్రాడ్యుయేషన్ పట్టాను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సంపత్, జైపాల్‌రెడ్డి, చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎస్ఆర్‌కే డిగ్రీ, పీజీ ప్రిన్సిపాల్ దత్తు కుమార్, కామర్స్ సైన్స్ ప్రిన్సిపాల్ మధుసూదన్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, బాల్‌రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గమాతకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఐలాపూర్ గ్రామంలో బుధవారం దుర్గమాత సేవాసమితి ఆధ్వర్యంలో తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగో రోజు ఉస్మాండా దేవి అవతారంలో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వేళలో అమ్మవారి మండపం వద్ద దాండియా ఆటలతో యువతీ యువకులు సందడి చేస్తున్నారు. కార్యక్రమంలో దుర్గ భవాని స్వాములు, మున్నూరు కాపు సభ్యులు పెద్దోళ్ల పోచయ్య, మేకల రాములు, ఆషాయాల గంగరాజు, సత్యనారాయణ, బాలయ్య పాల్గొన్నారు.



సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

- అధికారులు, ప్రజాప్రతినిధులు డుమ్మా

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు అవడంతో తూతూమంత్రంగా కొనసాగింది. బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ గరీబున్నిసా నహీం అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో రాకపోవడంతో రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన ప్రజాప్రతినిధులు, సర్వసభ్య సమావేశానికి హాజరుకాకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రజలు మండిపడుతున్నారు. మండల వ్యాప్తంగా 41 మంది గ్రామ సర్పంచులకు గాను 7గురు సర్పంచులు సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. అదేవిధంగా 17 శాఖలకు చెందిన అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావలసి ఉండగా కేవలం ఏడు శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. దీంతో సర్వసభ్య సమావేశం చప్పగా సాగింది. సమావేశంలో జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీఓ ప్రభాకర్ చారి, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అక్రమ మద్యం పట్టివేత



అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని అంబరిపేట గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి ఇంటిపై దాడి చేసి 120 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మురళి బుధవారం తెలిపారు. అంబారిపేట గ్రామానికి చెందిన రంగు శ్రీనివాస్‌గౌడ్ అక్రమంగా మద్యం విక్రయిస్తుండడంతో అతనిపై కేసు నమోదు చేసి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గడపగడపకూ కాంగ్రెస్

- పార్టీ ఆరు పథకాల ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు పథకాల పత్రాలను కాంగ్రెస్ నాయకులు బుధవారం గడపగడపకూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ఆరు పథకాలకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కే వీరన్న, కే బాలకిషన్, యూత్ మండలాధ్యక్షులు అంకం కృష్ణారావు, రాజంపేట్ పట్టణ అధ్యక్షులు రంగ గంగాధర్‌గౌడ్, యూత్ అధ్యక్షులు, మైనార్టీ మండల నాయకులు షాదుల్, చంద్రం, అప్సర అలీ, వజీత్ అలీ, మేకల నరసింహులు, పిట్ల సత్యం, ఎన్ఎస్‌యుఐ మండల శాఖ అధ్యక్షులు షేక్ జమీల్, ఎస్సీ సెల్ నాయకులు భీమయ్య, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి మండపాల వద్ద అన్నదానం



దుర్గాదేవి మండపం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని దుర్గాదేవి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఇంద్రనగర్ కాలనీలోని ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆరు పథకాలపై ప్రచారం



ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో పాల్గొన్న పార్టీ మండల అధ్యక్షులు

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని లచ్చపేట్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సునావత్ గణేష్ నాయక్ హత్ సే హత్ జోడో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నౌసిలాల్ రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

మాయమాటల ప్రభుత్వాలను నమ్మొద్దు

- మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నవీపేట్

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ మాయమాటల ప్రభుత్వాలను మూడోసారి నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మాయ మాటలతో నమ్మించి మోసం చేశారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం ఇప్పటికీ ప్రజల మదిలో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటల ప్రభుత్వం కాబోదని చేతల ప్రభుత్వంగా తమ మేనిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి పేద ప్రజల సంక్షేమాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ కిసాన్ మండల అధ్యక్షులుగా నిజాంపూర్ ఉపసర్పంచ్ సురకత్తుల పెద్దన్నకు నియామకపత్రాన్ని అందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో పలువురు కండువా కప్పుకుని చేరారు. ఈ కార్యక్రమంలో తాహెర్‌బిన్ హందాన్, శరత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

22న మందకృష్ణ మాదిగ రాక

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 22న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నిజామాబాద్ జిల్లాకు వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ తెలిపారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పూలంగ్‌లోని, మాదిగ బస్తిలోని మాదిగ కుల సంఘ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి మురళి కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు జరిగే రథయాత్ర ఈ నెల 22న నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మాదిగలు, సబ్బండ కులాలు అందరూ వేలాదిగా తరలివచ్చి మాదిగల విశ్వరూప సన్నాహక జిల్లా మహాసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు లసింగారి భూమన్న, నాగం రాజేష్, పిప్పెర సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్, రోడ్డ ప్రవీణ్, ఎంఎస్‌పి జిల్లా నాయకులు పోశెట్టి, మంద ప్రభాకర్, ఒమెుల్ల శ్రీనివాస్, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు బీరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శులు తలపాకా సుమన్, అయిలపకా సుమన్, ఎంఎంఎస్ జాతీయ, జిల్లా నాయకులు యమున, పద్మ, సావిత్రి, సుధ, కల్యాణి, ఎమ్మార్పీఎస్ నాయకులు గణేష్, కృష్ణ, హరి ప్రసాద్, రవి, మలయ్య, చిన్న యాదగిరి, సంజీవ్, నర్సింగ్ రావు, సాయిలు, స్వామి బస్తి మాదిగ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు కాపాడుకోవచ్చు

- సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి
- రైతులకు డ్రోన్ ద్వారా పిచికారీ ప్రదర్శన

నవతెలంగాణ-సదాశివనగర్

భారతీయ వరి పరిశోధన స్థానం రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అండ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమన్వయంతో డ్రోన్ ద్వారా వరిలో పురుగు మందులు, తెగుళ్ల మందు, ఎరువుల పిచికారీ ప్రదర్శనను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం ద్వారా సరైన సమయంలో సరైన సస్యరక్షణ చర్యలు చేపడతామని, సమయం ఆదా అవడంతో పాటు ఎక్కువ విస్తీర్ణంలో పంటలను కాపాడి మంచి దిగుబడి పొందే అవకాశం ఉంటుందని అన్నారు. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ ఎకరా పొలానికి 5 నుంచి 6 నిమిషాల్లో స్ప్రేయింగ్ పూర్తవుతుందని మామూలు స్ప్రేయర్లతో గంట నుంచి 2 గంటల సమయం పడుతుందని అన్నారు. పంటకు తెగులు వచ్చినప్పుడు ప్రాథమిక దశలోనే పిచికారీ చేయాల్సి ఉంటుందని, అలాంటి సమయంలో కూలీలు దొరక్క పిచికారీ ఆలస్యమైతే పంట దెబ్బతినేదని చెప్పారు. డ్రోన్లు వచ్చాక ఆ ఇబ్బంది తప్పిందని, పురుగుమందులూ ఆదా చేయవచ్చునని తెలిపారు. పురుగు మందులు పిచికారీతో రైతులకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు కూడా తప్పాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ రైతులు పయ్యావుల నర్సింలు, ఎర్ర నర్సారెడ్డి, బాణాల నర్సారెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేశ్వర్, చిన్న నర్సింలు, కొండల్‌రెడ్డి, గంగసాని సాగర్, తెనుగు సుధాకర్, డ్రోన్ ప్రతినిధులు సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పిచికారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సంబురంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కంఠేశ్వర్ : జిల్లా కేంద్రంలోని మారుతినగర్‌లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో బుధవారం ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. గౌరమ్మకు పసుపులు అద్ది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలను నిర్వహించి బతుకమ్మ ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక పండగ అని దసరా కంటే ముందు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తారని ఎంగిలి పూలతో బతుకమ్మను ప్రారంభించి 9వ రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని తెలిపారు. గౌరవ అతిథి స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ ఎస్ జ్యోతి మాట్లాడుతూ.. ముందుగా ఆమె గౌరమ్మను పూలను చూపుతూ పూజించారు. ప్రతి సంవత్సరం స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తామని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ టీఐ ప్రాజెక్టు మోహిజ్ అహమ్మద్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ కిరణ్మయి, మానసిక వికలాంగుల పాఠశాల సిబ్బంది, అందుల పాఠశాల సిబ్బంది, హెచ్ఐవీ నివారణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

ఉషోదయ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు..

బోధన్ : పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు బుధవారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలకు లయబద్ధంగా ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త పట్టణ మాధవీలత, కళాశాల డైరెక్టర్ సునీత, ప్రిన్సిపాల్ శైలజ, డా.మచ్చరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ

మద్నూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో కళాశాల విద్యార్థినిలు బతుకమ్మ పండుగను బుధవారం నిర్వహించారు. కళాశాల ఆవరణలో విద్యార్థినీల బతుకమ్మ ఆటపాటలతో దద్దరిల్లింది.





బోధన్ : ఉషోదయ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినీలు.. మద్నూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు..

విద్యుత్ వినియోగదారులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఈ రవీందర్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో విద్యుత్ బిల్లులు ఆన్లైన్లో ఫోన్ పే పేటీఎం ద్వారా చెల్లించేందుకు గానూ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఈ రవీందర్ మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఈసిహెచ్ హరిచంద్, ఏడిఈలు శ్రీధర్, ఆశ్రితరెడ్డి, జేఏఓ సంజీవ్ సిబ్బంది పాల్గొన్నారు.

టీ-ఎమ్మార్పీఎస్ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

అక్టోబర్ 5న హైదరాబాద్‌లో టీ-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదిగల యుద్ధభూమి సభకు మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బోధన్ నియోజకవర్గ ఇంచార్జి డప్పుల చంద్రయ్య అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని 18వ వార్డులో యుద్ధభూమి పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మాదిగలకు 23 సీట్లు కేటాయించాలని, గత 10 సంవత్సరాల నుంచి అమలు చేసిన సబ్ ప్లాన్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్ రూ.4000లు అందించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మందుగుల విద్యాసాగర్, టౌన్ ఇంచార్జి నాగయ్య, ఈరపురం పోశెట్టి, భూమయ్య, శంకర్, రాము, నాగులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పోచారం సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-కోటగిరి

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, పోచారం గెలుపు కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శంకర పటేల్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, కోటగిరి విండో అధ్యక్షులు కూచి సిద్దు, నాయకులు బీర్కూరు గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ మార్కింగ్ పనులు



లైటింగ్ మార్కింగ్ పనులు చేపడుతున్న సిబ్బంది

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆర్అండ్‌బీ ఏఈ వినోద్ బుధవారం సెంట్రల్ లైటింగ్‌కు సంబధించిన మార్కింగ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్ పనుల టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

అక్రమ కలప రవాణా వాహనం సీజ్



వాహనాన్ని పట్టుకున్న అటవీ అధికారులు

నవతెలంగాణ-రామారెడ్డి

అక్రమంగా కలప రవాణా చేస్తున్న వాహనాన్ని అటవీ అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన తోకల ప్రభాకర్ తన బొలేరో వాహనంలో మామిడి కట్టెలు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేశారు.